క్లుప్తంగా

ఆలయాలకు రూ.5 లక్షల విరాళం



ములకలపల్లి : మండలపరిధిలోని దేవాలయాల అభివృద్ధి నిమిత్తం తాండ్ర నారాయణరావు (టీఎన్నార్) మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.5 లక్షల నగదును శుక్రవారం విరాళంగా అందజేశారు. మంగలిగుట్ట గ్రామంలోని అమ్మవారి ఆలయానికి రూ.2 లక్షలు, రామచంద్రాపురంలోని సద్గురు సాయిబాబా ఆశ్రమానికి లక్ష రూపాయలు, గుట్టగూడెంలో నూతనంగా నిర్మిస్తున్న సీతారామ చంద్రస్వామి దేవస్థానానికి రూ.లక్ష, అన్నదానానికి 2 క్వింటాల బియ్యం, పూసుగూడెం, సుబ్బనపల్లిలోని లోని సీతారామ చంద్రస్వామి దేవాలయాలకు రూ.లక్ష నగదును ట్రస్ట్ చైర్మన్, ఎన్నారై తాండ్ర వెంకటేశ్వరరావు అందజేశారు. సద్గురు ఫౌండేషన్ అధ్యక్షుడు గాజర్ల వీరభద్రం గురూజీ, ట్రస్ట్ కో ఆర్డినేటర్ నడిపల్లి నవీన్‌కుమార్, ములకలపల్లి శివాలయ కమిటీ చైర్మన్ నరాటి ప్రసాద్, ఎంపీటీసీ కొర్రి భద్రం, అమర్‌నాథ్, కృష్ణ, పత్తీలాల్, వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రావు, నర్సింహారావు ఉన్నారు.

తునికాకు బోనస్ విడుదల చేయాలి

దుమ్ముగూడెం: పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ వెంటనే విడుదల చేయాలని మాజీ సర్పంచ్ రేసు వీరస్వామి, కొత్తపల్లి సర్పంచ్ గుండి వెంకటేష్ డిమాండ్ చేశారు. మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో కొత్తపల్లి జరిగిన గ్రామ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొరస చంద్రయ్య, రేసు రాంబాబు, జానకిరామ్, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, పాపారావు పాల్గొన్నారు.

వితరణ..

అశ్వాపురం: మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామంలో అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధమైన గుంజాల కృష్ణ కుటుంబానికి మేము సైతం మిత్ర మండలి ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.5 వేలు సర్పంచ్ కోడి కృష్ణవేణి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చావా వీరరాఘవులు, ట్రస్ట్ ఇన్‌చార్జ్ ఏడుకొండలు, సభ్యులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, బాదావత్ నాగేశ్వరరావు, తూము వీరరాఘవులు పాల్గొన్నారు.

అశ్వాపురం: మండల పరిధిలోని ఎలకలగూడెం గ్రామంలో పూరిల్లు దగ్ధమైన కలేటి నాగేశ్వరరావు కుటుంబానికి దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు బట్టలు, వంట పాత్రలు, బియ్యం, నిత్యావసర వస్తువులు వితరణగా అందజేశారు. ప్రముఖ న్యాయవాది గురుకృష్ణ రూ.1500 నగదు, 25 కేజీల బియ్యం అందజేశారు. సర్పంచ్ కలేటి నరసింహారావు, ఇస్లావత్ నాగ, బాషింగ్‌రాథోడ్, శివకామేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

నిధుల స్వాహాపై విచారణ చేయాలి

అశ్వాపురం: మండల పరిధిలోని నెల్లిపాక సహకార సంఘంలో రూ.20 లక్షలు నిధుల దుర్వినియోగంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేయాలని బీఆర్ఎస్ మండల కార్యదర్శి గడకారి రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం మొండికుంట గ్రామంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంఘంలో నిధుల దుర్వినియోగంపై పాలకవర్గ సభ్యులను విచారించి నిజా నిజాలు తెలుసుకొని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

అశ్వాపురం: మండల పరిధిలోని చింతిర్యాల గ్రామ పంచాయతీలోని కట్టంవారిగూడెం గ్రామంలో కట్టంవారిగూడెం యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్లూరి సీతారామరాజు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ మండల స్థాయి క్రికెట్ పోటీలను శుక్రవారం ఎంపీపీ ముత్తినేని సుజాత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గొల్లగూడెం ఎంపీటీసీ ఏనిక రవి, సర్పంచ్‌లు పాయం భద్రయ్య, సర్పంచ్ కల్లూరి లక్ష్మణ్, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేయాలి

ములకలపల్లి : బీజేపీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేసి, అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ పాలక్ అమర్‌సింగ్ పవార్, ఖమ్మం కార్పొరేటర్ సత్యనారాయణరావు అన్నారు. పార్టీ బూత్‌కమిటీ అధ్యక్షులు మరియు శక్తి కేంద్రాల అధ్యక్షులతో ములకలపల్లిలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ భూక్యా ప్రసాద్, నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాసరావు, మండలాధ్యక్షుడు అనుమల శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శులు సీతారాములు, గోగుల శంకర్, చెన్నకేశవులు, రాము, వేణుగోపాల్, సుధాకర్, పాలకుర్తి ప్రసాద్ పాల్గొన్నారు.

తిండి.. జాగ్రత్తండి..!





విచ్చలవిడిగా ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు

- నాసిరకం వస్తువులతో పదార్థాల తయారీ
- తరుచుగా తినే వారిలో దుష్పరిణామాలు

భద్రాచలంఅర్బన్: ఎంతో ఇష్టపడి తినే ఆహారం అనారోగ్యం పాలు చేయకూడదు. ఎందుకంటే కొన్ని బయట మార్కెట్లలో ఉన్న హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కుళ్లిన మాంసాన్ని జనానికి అంటగడుతూ సొమ్ము చేసుకుంటున్నాయి. అందుకే ముక్క తినే ముందు జాగ్రత్త పడండి. భద్రాచలంలో గతంలో ఇలాంటి ఘటనలు జరిగి, అవి సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టి, అధికారులు తూతూ మంత్రంగా తనిఖీ నిర్వహించి, చేతులు దులుపుకున్నారు. అయినా ఇప్పటికి పట్టణంలోని ఉన్న హోటళ్లో, రెస్టారెంట్లలో జరుగుతూనే ఉంటాయి కానీ ఎక్కడా బయటకు రాకుండా ఆయా నిర్వాహకులు అక్కడే వాటిని సరిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

చట్టం ఏం చెబుతోంది?

ఫుడ్‌సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా 2018 జూలై 10న ది ఈట్ రైట్ మూవ్‌మెంట్ అనే చట్టం తీసుకొచ్చింది. హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార పదార్థాలను అధికారులు క్రమం తప్పకుండా పరిశీలించాలి. అనారోగ్యకర పదార్థాలు ఉంటే జరిమానా, లేదంటే హోటళ్లను సీజ్ చేసే అధికారం ఉంది. భోజన హోటళ్లు, రెస్టారెంట్లు, మటన్, చికెన్ దుకాణాలకు చాలా వరకు అనుమతులు లేవు. ట్రేడ్ లైసెన్సు తీసుకోకుండానే దర్జాగా వ్యాపారం చేస్తున్నారు. కొన్ని హోటళ్లు కనీస నిబంధనలు పాటించడం లేదు.

ధ్రువపత్రాలు తప్పనిసరి..

వంటలు చేసే గదులు, వంటపాత్రలు పరిశుభ్రంగా పెట్టుకోవాలి. కనీసం ఆరు నెలలకు ఒకసారైనా గోడలు అంతా శుభ్రం చేసి పెయింట్ వేయాలి. హోటళ్లలో పని చేసే సిబ్బందికి ఎలాంటి రోగాలు లేవని వైద్యుడి నుంచి ధ్రువపత్రం తీసుకోవాలి. తాజాగా ఉన్న ఆహార పదార్థాలే వంటలకు వినియోగించాలి. ఆహారం నిల్వ చేసినా, ఉడికించినా నిర్ణీతని సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలు పాటించాలి. ఫ్రిడ్జిలో శాఖాహార, మాంసాహార పదార్థాలు వేర్వేరుగా నిల్వ ఉంచాలి.

ఆహారం కల్తీ...

కోళ్లఫారాల్లో జబ్బుపడి చనిపోయిన కోళ్లను తక్కువ ధరకే కొని వాటిని అసలైన చికెన్లో కలుపుతున్నారు. ఇక కొన్ని కోళ్ల ఫారాల్లో తక్కువ సమయంలో ఎక్కువ బరువు పెరగటానికి మందులు వినియోగిస్తున్నారు. ఇది ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మటన్లో పశుమాంసం, జబ్బు పడి చనిపోయిన గొర్రెలు, మేకల మాంసాన్ని కల్తీ చేస్తున్నారు. కొన్నిసార్లు రోజుల తరబడి నిల్వ ఉంచి అలానే వాడుతున్నారు.

రంగులతో మాయ..

పట్టణంలో చాలా హోటళ్లు, రెస్టారెంట్లు రంగులతో మాయ చేస్తుంటాయి. నిల్వ ఉన్న, కుళ్లిపోయిన మాంసాన్ని రంగుల్లో ముంచి, ఉప్పు, కారం దట్టించి వేడి చేసి తాజాగా వడ్డిస్తుంటారు. ఆకలిలో గమనించకుండా చాలా మంది తినేస్తుంటారు. రాత్రి వేళలలో రంగులు తప్పా వాటి నాణ్యత గుర్తించలేని పరిస్థితి. తినేటప్పుడు కాస్త జాగ్రత్తగా గమనిస్తే తెలిసిపోతుంది.

ఆరోగ్య సమస్యలు వస్తాయి



కల్తీ, నిల్వఉంచిన మాంసంతో కూరగాయాలతో చేసిన వంటకాలు తింటే తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. నిల్వ చేసిన మాంసం తింటే ఆహారం విషతుల్యమై ప్రాణాల మీదకు రావొచ్చు. ఆధునిక చిరుధాన్యాలతో కూడిన అల్పాహారాన్ని వదిలిపెట్టి భోజనం తీసుకుంటుండటంతో అనారోగ్యానికి లోనవుతున్నారు. ఆరోగ్యవంతంగా ఉండాలంటే చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవాలి.

– డా.రామకృష్ణ, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్, భద్రాచలం

'సూటబుల్ జాబ్' సమస్య పరిష్కరించాలి



మాట్లాడుతున్న నరసింహారావు

మణుగూరు రూరల్: సింగరేణి వ్యాప్తంగా ఓపెన్ కాస్ట్ గనుల్లో ఈపీ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సూటబుల్ జాబ్ సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఓసీ 2లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఏఎల్‌సీ సమక్షంలో సింగరేణి యాజమాన్యం చేసుకున్న ఒప్పందం ప్రకారం సూటబుల్ జాబ్ సమస్యను పరిష్కరించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు సీఐటీయూ ఎల్లవేళలా అండగా ఉండి పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో వెంకటరత్నం, టీవీఎం వీ.పసాద్, ఈశ్వరరావు, రామ్మూర్తి, విల్సన్‌రాజు, ఆపరేటర్లు నాసర్‌పాషా, రమేష్, నాగేశ్వరరావు, విఘ్నేష్, కృష్ణ, హరిప్రసాద్ పాల్గొన్నారు.

పందెం రాయుళ్ల అరెస్ట్

అన్నపురెడ్డిపల్లి: మండల పరిధిలోని మైబూబ్‌నగర్, కొండాయిగూడెం గ్రామాల శివారుల్లో నిర్వహిస్తున్న కోడి పందేల స్థావరాలపై స్థానిక పోలీసులు శుక్రవారం దాడి చేశారు. పోలీసుల దాడిలో రూ.5,500 నగదుతో పాటు, నాలుగు కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 11 మందిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్య తీసుకుంటామని హెచ్చరించారు.

వ్యక్తిపై కేసు నమోదు

భద్రాచలంఅర్బన్: అంబులెన్స్ ఢీకొని వ్యక్తికి గాయాలైన ఘటనలో అంబులెన్స్ డ్రైవర్‌పై కేసు నమోదైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని శాంతినగర్ కాలనీ వద్ద గురువారం రాత్రి బొర్రా రాంబాబు అనే వ్యక్తికి అంబులెన్స్ ఢీకొనగా తీవ్రగాయమవ్వడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఈ మేరకు డ్రైవర్ నర్సింహాపై రాంబాబు కుమారుడు సాయి చందుర్కర్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఏఎస్సై అప్పారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ..

మణుగూరు రూరల్: మణుగూరు ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు శుక్రవారం ఆవిష్కరించారు. న్యాయవాదులు కిషన్‌రావు, నరసింహరావు, పోశం భాస్కర్, చొక్కారావు, శైలజ, సంధ్య, కవిత పాల్గొన్నారు.

'సీపీఎస్'ను రద్దు చేయాలని జీపు జాతా

దుమ్ముగూడెం: జాతీయ విద్యా విధానం 2020 సీపీఎస్ విధానాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో మండలంలో జీపు జాతా శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు మురళీమోహన్ మాట్లాడుతూ... పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, షేర్ మార్కెట్‌లో పెట్టిన సీపీఎస్ చందా సొమ్ములు ఉద్యోగుల వాటాను జీపీఎస్‌కు, రాష్ట్ర ప్రభుత్వం వాటాను జమచేయాలని డిమాండ్ చేశారు. వెంకటేశ్వర్లు, స్వర్ణజ్యోతి, తావుర్య, విజయ్‌కుమార్, రూపవినయ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శివాలయంలో హోమం

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో శుక్రవారం చండీ హోమం నిర్వహించారు. పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని ఆలయంలో శ్రీస్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపించారు. అర్చకులు సత్యనారాయణశర్మ , సాయిలు ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'ఉపాధి' అధికారులపై వేటు

ములకలపల్లి : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో కాంట్రాక్ట్ పద్ధతిపై విధులు నిర్వహిస్తున్న ఏపీఓ విజయలక్ష్మి, ఈసీ వీరభద్రస్వామి, టీఏ స్వరూపలపై ఉన్నతాధికారులను వేటు వేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ పథకంలో మండలవ్యాప్తంగా రెండున్నర ఏళ్లలో సుమారు రూ.24 కోట్ల పనులు చేశారు. ఇటీవల ఆయా పనులను సంబంధించి ఇటీవల సోషల్ ఆడిట్ నిర్వహించారు. దీనిలో సుమారు 14 లక్షల రూపాయల అవినీతి జరిగినట్లు ఆడిట్ బృందం సభకు నివేదిక అందజేసింది. ఒక్క జగన్నాథపురంలోనే 10 లక్షల వరకూ స్వాహా చేసినట్లు గుర్తించింది, ఈ నేపథ్యంలో ఏపీఓ విజయలక్ష్మి, ఈసీ వీరభద్రస్వామి. టీఏ స్వరూల కాంట్రాక్ట్ విధులను తాత్కాలికంగా నిలిపివేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ విషయమై ఎంపీడీఓ ఆర్. చిన్ననాగేశ్వరరావును వివరణ కోరగా ఈజీఎస్ ఏపీఓ ఈసీ, టీఏ స్వరూప కాంట్రాక్ట్‌లను తాత్కాలికంగా నిలిపివేసిన మాట వాస్తవమే అని స్పష్టం చేశారు.

'స్కీం' వర్కర్ల హక్కులు పరిరక్షించాలి

అశ్వారావుపేట: స్కీం వర్కర్ల హక్కుల పరిరక్షణకు చట్టబద్ధ చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ, మధ్యాహ్న భోజన వర్కర్లు, అంగన్‌వాడీ, స్కీం వర్కర్ల దేశవ్యాప్త నిరసనలో భాగంగా శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ చల్లా ప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. సీఐటీయూ మండల కన్వీనర్ నరసింహరావు, స్కీం వర్కర్లు రాధ, రాజేశ్వరి, ఉష, కృష్ణవేణి, లక్ష్మి, సుందరి, నాగమణి, భారతి, సీత పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: సీఐటీయూ అఖిలభారత కమిటీ పిలుపుమేరకు స్కీం వర్కర్ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించి తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.బ్రహ్మాచారి, మండల కన్వీనర్ కొర్సా చిలకమ్మ, నాయకులు గజలక్ష్మి, కృష్ణవేణి, చిన్నక్క, కమలాదేవి,గొంది చిన్నక్క, కనకమ్మ, నరసమ్మ పాల్గొన్నారు.

ములకలపల్లి: స్కీం వర్కర్ల దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ వీరభద్రంకు వినతిపత్రం అందజేశారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు దుబ్బా ధనలక్ష్మి, సంఘం మండల కన్వీనర్ నిమ్మల మధు, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి వెంకటనర్సమ్మ, జయ, మండల కమిటీ సభ్యులు శ్రీను, సుజాత, అంజమ్మ పాల్గొన్నారు.

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. గ్రామిక మహిళా పట్టణ కన్వీనర్ మర్లపాటి రేణుక, ఎస్.నాగరాజు,లక్ష్మీకాంత్, ఐకేపీ వీఓఏల సంఘం అధ్యక్షుడు ఎం.వెంకటలక్ష్మి, కళావతి, బి.లలిత పాల్గొన్నారు.



అశ్వారావుపేట: ధర్నా నిర్వహిస్తున్న స్కీం వర్కర్లు

చండ్రుగొండ : మండలకేంద్రంలోని తహసీల్ ఎదుట ఆశవర్కర్లు ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ ఆందోళనకు సీపీఎం నాయకులు సంఘీభావం తెలిపారు.

కరకగూడెం: స్కీం వర్కర్ల హక్కుల పరిరక్షణకు చట్టబద్ధ చర్యలు తీసుకోవాలని సీఐటీయూ మండల నాయకులు కొమరం కాంతారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లతో స్థానిక తహసీల్ ఏదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ సంధ్యకు అందజేశారు. ఈ వర్కర్లు భవానీ, సుజాత, సమ్మక్క, పద్మా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు: సీఐటీయు ఆధ్వర్యంలో స్కీం వర్కర్లతో ఆందోళన చేపట్టి తహసీల్దార్ భగవాన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ బర్ల తిరుపతిరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, అనసూయ, పద్మ, వెంకటలక్ష్మి, విజయలక్ష్మి, పుష్ప పాల్గొన్నారు.

గుండాల: తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు భారీగా ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ నాగదివ్యకు వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ, సీఐటీయూ మండల కన్వీనర్ వజ్జా సుశీల, పాయం సారమ్మ, నజ్మా, సమ్మక్క, సరిత, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు రూరల్: స్కీం వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ కె.నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్, నరసింహారావు, హేమలత, వెంకటరమణ, అరుణ, శైలజ, చంద్రకళ, విజయ పాల్గొన్నారు.



బూర్గంపాడు: వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు



దుమ్ముగూడెంలో..

ప్రతీ పంచాయతీలో క్రీడా ప్రాంగణం



పోటీలను ప్రారంభిస్తున్న రేగా కాంతారావు

పినపాక: ప్రతీ పంచాయతీలో ఎకరం స్థలంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి క్రీడలను ప్రోత్సహిస్తామని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. మండలంలోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను వెలికితీసేందుకు ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తుందన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాఘవేంద్రరావు, సీఐ రాజగోపాల్, ఎస్సై సూరి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్వి, తహసీల్దార్ ఉషా శారద, ఎంపీపీ గుమ్మడి గాంధీ, సర్పంచ్ కోరం రజిని, మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



కెమెరాలను ప్రారంభిస్తున్న ఏఎస్పీ

భద్రాచలంఅర్బన్: ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడతాయని ఏస్పీ రోహిత్ రాజ్ అన్నారు. పట్టణంలోని హోటల్ ఓనర్స్ అసోసియేషన్ అండ్ భద్రాద్రి మినీ హోటల్ అసోసియేషన్ వారి సహకారంతో పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శుక్రవారం ఏఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేను సైతంలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను కూడా భాగస్వామ్యం చేయడంలో భాగంగానే కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణ వ్యాప్తంగా ఇప్పటి వరకు 110 కెమెరాలు పోలీసులు నిరంతరం పర్యవేక్షణలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు రెడ్డి, హోటల్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మినీ హోటల్ అసోసియేషన్ అధ్యక్షుడు జిందా, సభ్యులు, కానిస్టేబుల్ శెట్టి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన

మణుగూరు రూరల్: విద్యుత్ బిల్లులపై అదనంగా వస్తున్న సెక్యూరిటీ డిపాజిట్‌ను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఇప్పటికై నా పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసరాల ధరలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు విద్యుత్ బిల్లులో వస్తున్న సెక్యూరిటీ డిపాజిట్‌తో వినియోగదారులపై మరింత భారం పడుతోందన్నారు. అనంతరం ఏఈ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. మున్నాలక్ష్మీ కుమారి, ఆర్.లక్ష్మీనారాయణ, ఎస్‌కె.సర్వర్, అక్కి నరసింహారావు, తోట రమేష్ పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహ సంబంధాలు

బూర్గంపాడు: క్రీడలతో స్నేహ సంబంధాలు వెల్లివిరుస్తున్నాయని ఎస్సై సంతోష్ అన్నారు. బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం 15వ యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నీ ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్ టోర్నీ నిర్వాహక ప్రతినిధులు ఎండీ.సోహెల్‌పాషా, గొనెల సర్వేశ్వరరావు, గొనెల నాని, భజన సతీష్, బొల్లు రవి, అబ్దుల్ సలీమ్,భజన ప్రసాద్, మంద ప్రసాద్, సారథి, సత్తిపండు,బబ్బురాయుడు పాల్గొన్నారు.

సాగని కొనుగోళ్లు

దుమ్ముగూడెం: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద చిరిగిన పాడైపోయిన గన్నీ బ్యాగులు ఉండటంతో మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయడం లేదని దీని వలన రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని రైతు సంఘం జిల్లా అధ్యక్షా, కార్యదర్శులు యలమంచి వంశీ, అన్నవరపు సత్యనారాయణలు ఆరోపించారు. శుక్రవారం మండలంలోని సీతారాంపురం, నర్సాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుసంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అధికారులు తక్షణమే స్పందించి కొత్త గన్నీ బ్యాగులను కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొడాలి లోకేష్, కారం సీతారాములు, సున్నం రమేష్, రాజు, రత్తయ్య పాల్గొన్నారు.

వెంటనే ఇళ్లు నిర్మించాలి

బూర్గంపాడు: గోదావరి వరద బాధితులకు, నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే ఇళ్లు నిర్మించాలని ప్రగతిశీల మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్మల డిమాండ్ చేశారు. కృష్ణసాగర్ క్రాస్‌రోడ్డులో గోదావరి వరద బాధితులు 146 రోజులుగా చేస్తున్న నిరాహారదీక్షలకు పీఓడబ్ల్యూ నాయకులు మద్దతు తెలిపారు. బానోత్ హుక్లా, పెద్దగోని ఆదిలక్ష్మీ, పున్నంచంద్, జక్కం కొండలరావు, ముత్యాల సత్యనారాయణ, ఎట్టి లక్ష్మణ్, కొమరం సుజాత, కొమరం భద్రమ్మ పాల్గొన్నారు.

ఈద్గాకు స్థలం కేటాయించాలి

కరకగూడెం: ఈద్గాకు స్థలం కేటాయించాలని, మండల కేంద్రంలోని సర్వే నంబర్ 239లో గల ఖబరస్తాన్ భూములు ఆక్రమణకు గురయ్యాయని వెంటనే సర్వే చేయించాలని కోరుతూ శుక్రవారం కరకగూడెం కో-ఆప్షన్ సభ్యులు షేక్ సోందుపాషా తహసీల్‌లో డీటీ సంధ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సఫియా మస్జిద్ కమిటీ సదర్ సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, జామా మస్జిద్ సదర్ సయ్యద్ సజ్జాద్, మౌలానా ఫిరోజ్, షేక్ ఖలీల్, యాకుబ్, అజ్జు, షేక్ ఖలీల్ పాషా పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

చండ్రుగొండ: మండలకేంద్రం చండ్రుగొండలోని సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో బాధితరైతు కుటుంబానికి మంజూరైన ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా చెక్కును శుక్రవారం సొసైటీ చైర్మన్ చెవుల చందర్‌రావు పంపిణీ చేశారు. రేపల్లెవాడ గ్రామానికి చెందిన రైతు దేశబోయిన రామయ్య ఈ పథకంతో బీమా చేసుకోగా ఆయన భార్య మంగమ్మకు రూ. 2 లక్షల చెక్కును అందించారు. బ్యాంకు మేనేజర్ రాగమయి, సొసైటీ సీఈఓ లంకా నర్సింహారావు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం

మణుగూరు టౌన్: మండలంలోని అశోక్ నగర్ ప్రాంతంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న శనిగరపు స్వరూప, ఆమె కుమార్తెల వైద్య ఖర్చుల నిమిత్తం మణుగూరు జనం కోసం మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థిక సాయం శుక్రవారం బాధితులకు అందజేశారు. సంస్థ వ్యవస్థాపకుడు కృష్ణారెడ్డి, సభ్యులు ప్రసాద్, కృష్ణరాజు, నాగేంద్ర పాల్గొన్నారు.

ములకలపల్లి: మండలపరిధిలోని భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన తాళ్ల శ్రీనివాస్ పెయింటింగ్ పనులు చేస్తుండగా ప్రమాదంలో గాయపడగా బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు. ములకలపల్లి మాజీ జెడ్పీటీసీ సభ్యుడు 10 వేల రూపాయలను నగదును బాధిత కుటుంబానికి అందజేశారు.

చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలి

భద్రాచలంటౌన్: ఆదివాసీ గిరిజనులు తమ సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలని భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ సూచించారు. పట్టణంలోని రాజుపేట కాలనీలో గత నెల రోజులుగా ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గుడిసెలను పట్టణ సీఐ నాగరాజు రెడ్డితో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివాసీ సంఘాల నాయకులతో మాట్లాడారు. సర్వే నెంబరు 50/2 లోని భూమి పట్టా వుందని వెంటనే ఈ భూమిలో వేసిన గుడిసెలను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింహారావు, ఎస్సై మధుప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అటెన్షన్ ప్లీజ్

ఈ లారీ తీసేదెన్నడో?



మణుగూరు సింగరేణి కాలరీస్ ఏరియా జీఎం కార్యాలయానికి కూతవేటు దూరంలో కొన్ని రోజుల క్రితం ప్రమాదానికి గురైన లారీ నడిరోడ్డుపై నిలిచి ఉంది. ఘటన జరిగిన రోజు నుంచి లారీ యజమాని కానీ, సింగరేణి అధికారులు కానీ తీయలేదు. ప్రస్తుతం లారీ ఉన్న చోట అనేక మార్లు ప్రమాదాలు జరిగాయి. ఈ లారీని సంఘటన స్థలం నుండి తీసివేయకపోతే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు.

\- మణుగూరు రూరల్

ప్రశ్నించాల్సిన అధికారి : డి. లలిత్‌కుమార్, ఏరియా ఎస్‌ఓటు జీఎం
సెల్ నంబర్ : 9491145032